# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ


కల్వకుర్తిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

### బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, అక్టోబర్ 7 : తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అన్నారు. దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ లను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్ర మాన్ని శనివారం పట్టణంలో ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు దసరా పండుగను ఘనంగా నిర్వహిం చేకునేందుకు సారెగా ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తుందన్నారు. ప్రతీసోదరి పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలందరి సంక్షే మాన్ని కాంక్షిస్తుందని చెప్పారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, కమిషనర్ అశ్రి త్‌కుమార్, కౌన్సిలర్లు లక్ష్మి, మంజుల, భోజిరెడ్డి, యాదమ్మ, శ్రీనివాసులు, మధు, నాగేశ్, రాజు, ఆర్‌పీలు పూర్ణిమ, మాధవి, కన్యాకుమారి, ఫాతి మా, పద్మ, శారద, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, అక్టోబర్ 7 : ఆడపడుచులకు దసరా పండుగ కానుకగా ప్రభుత్వం బతు కమ్మ చీరలు పంపిణీ చేస్తున్నదని సర్పం చులు దార్లకుమార్ , జయమ్మ, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య అన్నారు. శనివారం మండలంలోని బైరాపూర్, రాచూర్ తది తర గ్రామాల్లో దసరా పండుగ సంద ర్భంగా ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలకు, ప్రజాప్రతినిధులకు అందజేశారు. మహిళలు సీఎం కేసీఆర్ తోబుట్టువులా సారెచీరలను పంపిణీ చేస్తు న్నారన్నారు. కార్యక్రమంలో కార్యద ర్శులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

**వంగూరులో..**

వంగూరు, అక్టోబర్ 7 : మండలం లోని ఉమ్మాపూర్‌లో దసరా పండుగ కానుకగా ప్రభుత్వం మహిళలకు అందించే బతుకమ్మ చీరలను శనివారం సర్పంచ్ ఆంజనేయులు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్ దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం మహిళల కోసం సారె అందిస్తూ తెలంగాణ సంస్కృతిని పెంపొందిం చారన్నారు. ఆయా గ్రా మాల్లో ప్రజాప్రతినిధు లచే మహిళలకు చీర లను అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

**చారకొండలో..**

చారకొండ, అక్టోబర్ 7 : మహిళల సంక్షేమా నికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని సర్పంచ్ నరేశ్‌నాయక్ అన్నారు. శనివారం మండలం లోని మర్రిపల్లి పంచా యతీ కార్యాలయంలో దసరా కానుకగా ప్రభు త్వం అందజేస్తున్న బతు కమ్మ చీరలను మహిళ లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలుచేస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, బీఆర్ఎస్ మండల ప్రచారకార్యదర్శి సుధా కర్‌రెడ్డి, మద్దివెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


వెల్దండ: బైరాపూర్‌లో చీరలను అందజేస్తున్న సర్పంచ్ కుమార్


వంగూరు : ఉమ్మాపూర్‌లో చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్


చారకొండ : మర్రిపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

## క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట


స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 7 : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నదని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. శనివారం మున్సిపా లిటీ 21వ వార్డులో యువజ్యోతి యువజన సంఘానికి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను మున్సి పల్ చైర్మన్ ఎడ్మసత్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్ స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకో వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్ సైదులుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీని వాసులు, తాహేర్‌అలీ, శేఖర్‌గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులు పరిశీలన**

పట్టణంలోని వివిధ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ సత్యం పరిశీలించి కాలనీవాసులతో మాట్లాడారు. మున్సిపాలిటీలో ప్రతికాల నీని అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సైదులు, ఏఈ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

**◆16 మందిపై బైండోవర్ కేసులు**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : జిల్లాలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తెలకపల్లి, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ సర్కిల్ పరి ధిలోని పలు మండలాల గ్రామాల్లో శనివారం గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు. దాడుల్లో 2,680 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయగా, 48 లీటర్ల సారా, 6 లీటర్ల అక్రమ మద్యం, 960 కిలోల నల్ల బెల్లం స్వాధీనం చేసుకొని, మూడు వాహనాలను సీజ్ చేసి, 16 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఐదు సర్కిళ్ల పరిధిలో 50 మంది ఎక్సైజ్ అధికారులతోపాటు జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడుల్లో పాల్గొన్నట్లు తెలిపారు.


బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

## ఓపెన్‌స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**■ అదనపు కలెక్టర్ సీతారామారావు**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : జిల్లాలో తెలంగాణ ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు సూచించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో శనివారం ఆయన పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశమై పలు సూచనలు తెలిపారు. ఈనెల 16 నుంచి అక్టోబర్ 26వ తేదీ వరకు పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్, జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఓపెన్ పరీక్షలు 2 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపె న్‌స్కూల్ పరీక్షలకు 390 మంది విద్యార్థులు హాజరుకా నున్నట్లు తెలిపారు. పదో తరగతిలో 178 మంది విద్యా ర్థులు, ఇంటర్మీడియట్‌లో 170 మంది విద్యార్థులు పరీ క్షలు రాయనున్నట్లు వెల్లడించారు. అలాగే ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రాక్టికల్ పరీక్షలకు 42 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకునేలా అవ గాహన కల్పించడంతో పాటు కేంద్రాల్లో తాగునీరు, వైద్య శిబిరాలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. అలాగే, మాస్ కాపీయింగ్, అవాంఛనీయ ఘటనలు కాకుండా పోలీసుల సహకారం తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, పరీక్షల నిర్వహ ణాధికారి రాజశేఖర్‌రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినే టర్ నాగరాజు, ఆర్టీసీ డీఎం దేవరాజ్, తాసీల్దార్ జాకీర్ అలీ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


పరీక్షలపై సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


సీసీ రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, అక్టోబర్ 7: పట్టణంలోని విద్యానగర్ 11వ వార్డులో రూ.25లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం సాయంత్రం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, కౌన్సిలర్ చైతన్య, కిశోర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకూ క్లబ్ సేవలు విస్తరించాలి


అతిథులను సన్మానిస్తున్న వాసవీక్లబ్ బృందం

కల్వకుర్తి, అక్టోబర్ 7 : పల్లెపల్లెకూ వాసవీక్లబ్ సేవలు విస్తరించాలని ఇంట ర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రమేశ్‌బాబు తెలిపారు. పట్టణంలోని వాసవీక్లబ్‌లో శనివారం ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వనాథం నగేశ్, సీనియర్ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రమేశ్‌బాబు హాజరై మాట్లాడారు. పల్లెపల్లెకూ వాసవీక్లబ్ సేవలు విస్తరించాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు హరికృష్ణ, శ్రీనివాస్, రామకృష్ణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి, అక్టోబర్ 7 : కల్వకుర్తి, అచ్చంపేట తెలంగాణ గిరిజన గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో పార్ట్ టైం టీచర్స్, అధ్యాపకుల కోసం దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సుజా తరావు శనివారం ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిం చిన ధ్రువీకరణ పత్రాలతో అక్టోబర్ 9న సోమవారం డెమోకు హాజరుకావా లని ప్రిన్సిపాల్ చెప్పారు. మరింత సమాచారం కోసం 9490957316, 8333925372 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## నేడు వైద్యశిబిరం

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 7 : పట్టణంలోని షిరిడీసాయి, సత్యసాయి ప్రశాంతి సన్నిధిలో సత్యసేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ కన్వీనర్ లక్ష్మణ్‌బాపూ పేర్కొన్నారు. ఆది వారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వ హించే వైద్యశిబిరంలో ప్రత్యేక వైద్యబృందం హాజరై వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీసీ గర్జనను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 7 : వంగూరులో వైవీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహిస్తున్న బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్‌గౌడ్ కోరారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో 11 గంటలకు నిర్వహించే బీసీ గర్జన సభను అన్ని కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు, బీసీ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, అక్టోబర్ 7 : మండలంలోని నారాయణపూర్‌తండాలో బాణావత్ నరేశ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో శనివారం వైస్ ఎంపీపీ శాంతి , బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, చెర్కూర్ మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్ నాయక్ పరామర్శించారు. మృతుడి భార్య శారదకు రూ.5వేలు నగదు ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో రవినాయక్ తదితరులు ఉన్నారు.

## బ్యాంక్ లావాదేవీలపై అవగాహన

చారకొండ, అక్టోబర్ 7 : బ్యాంక్ లావాదేవీలపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. శనివారం మండ లంలోని దొంతులగుట్ట తండాలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ నగదు రహిత, సైబర్ నేరాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకా లను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎం.వీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ కోటేశ్వర్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ జయ, బ్యాంక్ మిత్ర కవిత తదితరులు పాల్గొన్నారు.